పల్ల వెంకన్న నర్సరీలో పూల మొక్కలతో ఇలా న్యూ ఇయర్‌కు స్వాగతం పలికారు. నర్సరీ అధినేత పల్ల సత్తిబాబు, కుమారులు వెంకటేష్, వినయ్ దీన్ని రూపకల్పన చేశారు.

పోలీసు శాఖపై విలీన ప్రభావం

- పునర్విభజనతో పెరిగిన విస్తీర్ణం, జనాభా
- తెరపైకి కొత్త డివిజన్ ప్రతిపాదన
- కీలక పోలీస్ అధికారుల పోస్టులు ఖాళీ
- సబ్ డివిజన్ పరిధిలో మారనున్న పరిధులు

ప్రజాశక్తి - కొవ్వూరు

జిల్లాల పునర్వ్యవస్థీకరణతో పోలీస్ వ్యవస్థలో మార్పులు అనివార్యంగా కనిపిస్తుంది. మండపేట నియోజకవర్గాన్ని జిల్లాలో విలీనం చేయడంతో జిల్లా జనాభా నేటి నుంచి 20.5 లక్షలకు చేరింది. 19 మండలాలు ఉన్న జిల్లా పరిధి 22కి, గ్రామాల సంఖ్య 258 నుంచి 320కి పెరిగాయి. జనవరి ఒకటి నుంచి మండపేట నియోజకవర్గం అధికారికంగా జిల్లా పరిధిలో కలవనుంది. నేటి నుంచి జిల్లా పరిధి భారీగా పెరిగిన నేపథ్యంలో కీలక పోలీస్ అధికారుల పోస్టులు ఖాళీగా ఉండడం, సిబ్బంది కొరత పోలీసులకు సవాల్‌గా మారాయి.

గతంలో జరిగిన పునర్వ్యవస్థీకరణ సమయంలో పెద్దాపురం సర్కిల్‌లో ఉన్న రంగంపేటను అనపర్తి సర్కిల్‌లో చేర్చారు. అనపర్తి సర్కిల్‌లో ఉన్న రాయవరంను మండపేట సర్కిల్‌కు మార్చారు. రామచంద్రపురం డిఎస్‌పి పరిధిలో ఉన్న అనపర్తి సర్కిల్‌ను రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ డిఎస్‌పి పరిధిలోకి తెచ్చారు. దీంతో ఈ జోన్ పరిధి పెరిగింది. దీంతో జిల్లాలో కొత్తగా మరో డివిజన్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన తెరపైకి వచ్చింది.

పక్క జిల్లా పరిధిలో మూడు మండలాలు

పరిపాలన సౌలభ్యం కోసం ద్వారకాతిరుమల, పెదపూడి మండలాలను పక్క జిల్లాల్లో విలీనం చేశారు. అలాగే గోకవరం మండలానికి ఇదే రకమైన సమస్య ఉంది. దీంతో పోలీస్ అధికారుల విధులకు పలు రకాల సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి.

నియోజకవర్గానికో సర్కిల్ కలేనా...?

గతంలో నియోజకవర్గానికి ఒక సర్కిల్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉంది. కొవ్వూరు, నిడదవోలు నియోజకవర్గాల్లో పోలీస్ స్టేషన్లు అన్ని ఒకే సర్కిల్‌లో ఉండడంతో ఇబ్బందులు లేవు. రాజానగరం, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం సిటీ పరిధిలో పోలీస్ స్టేషన్లన్నీ జిల్లా పరిధిలోనే ఉన్నాయి. పునర్విభజన సమయంలో ద్వారకా తిరుమల, పెదపూడి మండలాలు పక్క జిల్లా పరిధిలో చేరడంతో కొన్ని రకాల ఇబ్బందులు తలెత్తాయి. గోపాలపురం నియోజకవర్గ పరిధిలో ఉన్న ద్వారకా తిరుమలను ఏలూరు జిల్లాలో కలిపారు. దీంతో ఈ మండలం ఏలూరు సబ్ డివిజన్ పరిధిలోకి వెళ్లింది. ప్రస్తుతం భీమడోలు సర్కిల్ కొనసాగుతుంది. అనపర్తి నియోజకవర్గం పరిధిలో ఉన్న పెదపూడి మండలాన్ని కాకినాడ జిల్లా పరిధిలో చేర్చడంతో ఈ మండలం కాకినాడ రూరల్ సర్కిల్ పరిధిలో కొనసాగుతుంది. జగ్గంపేట నియోజకవర్గ పరిధిలో ఉన్న గోకవరం మండలం జిల్లా పరిధిలో కొనసాగుతుంది.

కొత్త సర్కిళ్లు ఏర్పాటుతో సమస్యకు చెక్

దేవరపల్లిలో కొత్తగా సర్కిల్ ఏర్పాటు చేశారు. దేవరపల్లి పోలీస్ స్టేషన్‌ను అప్ గ్రేడ్ చేసి సిఐను నియమించారు. జంగారెడ్డిగూడెం డిఎస్‌పి పరిధిలో ఉన్న గోపాలపురాన్ని దేవరపల్లి సర్కిల్‌లో కలిపారు. తాడేపల్లిగూడెం సర్కిల్ ఉండే నల్లజర్ల పోలీస్ స్టేషన్‌ను కొవ్వూరు డిఎస్‌పి పరిధిలోకి తెచ్చారు. ఈ స్టేషన్ అప్ గ్రేడ్ చేసి సిఐను నియమించారు. తణుకు సర్కిల్ పరిధిలో ఉండే ఉండ్రాజవరం స్టేషన్, పెనుగొండ సర్కిల్ పరిధిలో ఉన్న పెరవలి పోలీస్ స్టేషన్లను నిడదవోలులో చేర్చడంతో పోలీస్ అధికారులకు, ప్రజలకు పరిపాలన సౌలభ్యం సాకారమైంది.

కీలక పోలీస్ అధికారుల పోస్టులు ఖాళీ

జిల్లాలో ముగ్గురు అడిషనల్ ఎస్‌పిల పోస్టులు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. లా అండ్ ఆర్డర్ ఎఎస్‌పి ఆరు నెలలలో ఉద్యోగ విరమణ చేయనున్నారు. అడ్మిన్ ఎఎస్‌పి ఇటీవల విజయవాడ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు. క్రైం ఎఎస్‌పి రెండు నెలల క్రితం ఉద్యోగ విరమణ చేశారు. రాజమహేంద్రవరంలో అత్యంత కీలకమైన ట్రాఫిక్ డిఎస్‌పి పోస్ట్ సైతం ఖాళీగానే ఉంది. మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్‌పి పోస్ట్ ఆరు నెలలు మంచి ఖాళీగా ఉంది. ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్‌కు ఇద్దరు ఎస్ఐలు ఉండాల్సి ఉండగా ఒక్కరే పని చేస్తున్నారు. కొవ్వూరు పోలీస్ స్టేషన్‌లో రెండు ఎస్ఐ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. సెంట్రల్ డిఎస్‌పి 3 నెలల క్రితం ఉద్యోగ విరమణ చేశారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడిపందేలు, జూదాలు, జోరుగా సాగే అవకాశం ఉంది. కీలక పోస్టుల ఖాళీలతో పోలీస్ శాఖ సవాళ్‌ను ఎదుర్కోకోక తప్పని పరిస్థితి నెలకొంది.

సబ్ డివిజన్ ఏర్పాటు అయ్యేనా..?

జిల్లా పునర్వ్యవస్థీకరణ భాగంగా మండపేట నియోజకవర్గం జిల్లాలో కలవడంతో కొత్త పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటుపై అధికారులు యోచిస్తున్నారు. తాత్కాలికంగా మండపేట సర్కిల్ పరిధిలో ఉన్న మూడు మండలాలను ఈస్ట్ జోన్ పరిధిలో కొనసాగుతాయి. అనపర్తి, మండపేట, బొమ్మూరు, కడియం సర్కిళ్లను కలిపి కొత్త డివిజన్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉంది. దీనిలో రాజానగరం, రాజమ హేంద్రవరం టూ టౌన్ విలీనం చేస్తే ఎలా ఉంటుందనే వాదన వినిపిస్తుంది. ఈస్ట్, సౌత్ జోన్ల తోపాటు మండపేట నియోజకవర్గాన్ని కలిపి మూడవ సబ్ డివిజన్ ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నారు.కొత్త సబ్ డివిజన్ ఏర్పడితే జోన్ల పరిధి కూడా మారే అవకాశం ఉంటుంది.

అందరికీ మంచి జరగాలి : మంత్రి దుర్గేష్

కొత్త ఆశలు, కొత్త ఆశయాలు, కొత్త లక్ష్యాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న అందరికీ సత్ఫలితాలు కలగాలని మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాదిన్నర కాలంలో సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, సరికొత్త ఆశయాలతో 2026 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్నామని తెలిపారు. ప్రజా క్షేమమే ధ్యేయంగా ఈ ఏడాది మరిన్నో మంచి పనులు చేసేందుకు కృషి చేస్తామన్నారు.

సంయమనంతో నూతన సంవత్సర వేడుక: కలెక్టర్

నూతన సంవత్సర వేడుకలను సంయమనం, సామాజిక బాధ్యతతో నూతన సాంప్రదాయానికి ప్రతీకగా జరుపుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులతో ఇంటి వద్దనే నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ, మంచి విలువలు ప్రతిబింబించే విధంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలి. 2026 సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి మంచి జరగాలి. ప్రభుత్వ సహకారంతో జిల్లా రానున్న సంవత్సరం మరింతగా పురోభివృద్ధి సాధించాలి. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

నూతన లక్ష్యాలతో ముందుకు సాగాలి: కమిషనర్

నూతన లక్ష్యాలను చేరుకోవడానికి, కొత్త అవకాశాలను అన్వేషించడానికి 2026 సంవత్సరం స్ఫూర్తిని ఇవ్వాలని కోరుకుంటున్న. ప్రమాదరహితంగా ఈ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి. నగరంలోని ప్రతి ఒక్క కుటుంబంలోనూ ఆనందం నింపే సంవత్సరంగా 2026 గుర్తుండిపోవాలి. లక్ష్యాలను అధిగమించేందుకు యువత కృషి చేయాలి. కొత్త ఆశలు, ఆకాంక్షలతో నూతన సంవత్సరంలోకి అడుగు పెడుతున్న నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

విశాఖపట్నంలో ఈ నెల 4వ తేదీ వరకూ జరుగుతున్న సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కర్రి రామకృష్ణ పిలుపునిచ్చారు. మహాసభ ప్రారంభ సూచికగా స్థానిక హార్లిక్స్ ఫ్యాక్టరీ వద్ద సిఐటియు జెండాను హార్లిక్స్ ఫ్యాక్టరీ రిటైర్డ్ కార్మికుడు పడాల. రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి జరుగుతున్న అఖిలభారత మహాసభ విజయవంతానికి ఆర్థికంగా సహకరించిన కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 4న జరిగే ప్రదర్శన, బహిరంగ సభకు పెద్దఎత్తున కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతానికి హార్లిక్స్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు కొత్తూరి. రంగారావు, దడాల .శేషారావు, సిహెచ్.రామకృష్ణ, రుద్ర రామకృష్ణ, డి.నారాయణరావు, చోటు, పివి.రమణ, వి.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి - చాగల్లు

పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని ఉన్నగట్ల జడ్‌పి ఉన్నత పాఠశాలలో మండలంలోని ఉన్నత పాఠశాలలకు చెందిన హెచ్‌ఎంలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని చిక్కాల సొసైటీ రూ.1 లక్ష, ఉన్నగట్ల సొసైటీ నుంచి రూ.1 లక్ష, కలవలపల్లి సొసైటీ నుంచి రూ.50 వేలు, మార్కొండపాడు సొసైటీ నుంచి రూ.50 వేలు మొత్తం రూ.3 లక్షలను మండలంలోని ఏడు ఉన్నత పఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులు కేటాయించారు. సంబంధిత నిధులను ఈ సమావేశంలో ఎంఇఒలు కెవిఎస్.రామాంజనేయులు, సిహెచ్.శుభాకర్‌లకు ఎంఎల్ఎ చేతుల మీదుగాఅ అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎంలు మాట్లాడుతూ 10వ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించే లక్ష్యంతో ప్రభుత్వం 100 రోజులపాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాదించటానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, దీని పర్యవేక్షణకు ప్రతి పాఠశాలకు ఒక ప్రత్యేక అధికారిని నియమించారని తెలిపారు ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేయటానికి సొసైటీలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఆళ్ళ హరిబాబు, ఉన్నగట్ల సొసైటీ అధ్యక్షుడు బొల్లిన శివనాగేంద్ర, లవలపల్లి సొసైటీ అధ్యక్షుడు అబ్బూరి సీతారాం, ఉన్నగట్ల సొసైటీ సెక్రటరీ కేతనపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఒకు చెక్‌ను అందిస్తున్న ఎంఎల్ఎ ముప్పిడి

జిల్లాలో 88 శాతం పింఛన్ల పంపిణీ

జిల్లాలో బుధవారం తెల్లవారుజామునే ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో పెట్టుకుని ఒకరోజు ముందుగానే ప్రభుత్వం పింఛన్ల పంపిణీని చేపట్టింది. జిల్లావ్యాప్తంగా బుధవారం మధ్యాహ్నం నాటికే 88 శాతం పింఛన్లను పంపిణీ చేసినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి వెల్లడించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కడియం మండలంలోని వేమగిరిలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ కీర్తి చేకూరి పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లను అందిస్తున్న తీరును పరిశీలించారు. ప్రతినెల ఇంటి వద్దనే పెన్షన్ సొమ్ము అందచేయడం జరుగుతోందా, నిత్యావసర సరుకుల పంపిణీ సక్రమంగా జరుగుతోందా అనే విషయాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2,34,076 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.102.82 కోట్ల పింఛన్ సొమ్మును పంపిణీ చేయాల్సి ఉండగా, బుధవారం మధ్యాహ్నం వరకు 2,06,405 మంది (88 శాతం) లబ్ధిదారులకు రూ.89.88 కోట్లు ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ ఎన్‌వివిఎస్.మూర్తి, ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ సునీల్ కుమార్, ఎంపిడిఒ రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** మండలంలోని వడ్లూరులో జరిగిన పింఛన్ల పంపిణీలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. అలాగే ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఆయన ముచ్చటించి, మిడ్డే మీల్స్ నిర్వాహణపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చదువు, వసతులు సంతీప్తికరంగా ఉన్నాయని, తమ పాఠశాలకు లెక్కల మాస్టారు లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని విద్యార్థులు వివరించారు. హెచ్‌ఎంతో మాట్లాడి త్వరలోనే లెక్కల మాస్టారును నియమించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతోపాటు, నియోజకవర్గ ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్, పిఎసిఎస్ అధ్యక్షులు, ఇతర నాయకులు పాల్గొన్నారు. **నిడదవోలు** మండలంలోని రావిమెట్ల గ్రామంలో చేపట్టిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. లబ్ధిదారులతో మాట్లాడారు. **రాజమహేంద్రవరం సిటీ** నగరంలోని 6వ వార్డులో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్ఎ ఆదిరెడ్డి వాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రాజమహేంద్రవరం రూరల్** రాజమహేంద్రవరం రూరల్ పరిధిలోని 16వ డివిజన్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, ఏడాకుల వెంకటేశ్వరరావు, కుంచె హనుమంతరావు, చలమూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. **చాగల్లు** మండలంలో బుధవారం ఒక్కరోజు 90 శాతం పింఛన్లను లబ్ధిదారులకు అందజేసినట్లు ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి తెలిపారు. చాగల్లులో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఆళ్ల హరిబాబు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.

కడియంలో లబ్ధిదారుతో మాట్లాడుతున్న కలెక్టర్

రాజమండ్రిలో పింఛన్‌ను పంపిణీ చేస్తున్న ఆదిరెడ్డి వాసు

ఉండ్రాజవరంలో మాట్లాడుతున్న మంత్రి కందుల

డ్రోన్ అందజేసిన అసాగో కంపెనీ

ప్రజాశక్తి - గోకవరం

అసాగో ఇండస్ట్రీస్ సంస్థ సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా బుధవారం డిఎస్‌పి కార్యాలయానికి ఒక ఆధునిక డ్రోన్‌ను అందజేసింది. ఈ డ్రోన్‌ను అసాగో ఇండస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ వి.కె. శుక్ల డిఎస్‌పి శ్రీకాంత్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వికె.శుక్లా మాట్లాడుతూ పోలీస్ శాఖకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడం ద్వారా నేరాల నియంత్రణ, ప్రజల భద్రత మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ముఖ్యంగా నిఘా, అనుమానితులను గుర్తించడంలో డ్రోన్‌లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా అసాగో సంస్థకు డిఎస్‌పి శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ మూర్తి, ఎస్ఐ పవన్‌కుమార్, అసాగో కంపెనీ ప్రతినిధులు పుల్లా రెడ్డి, భవానీశంఖర్ పాల్గొన్నారు.

మూడు నెలల్లో కార్పొరేషన్ ఎన్నికలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

మరో మూడు నెలల్లో కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతాయని, ఎవరు అడ్డు వచ్చిన ఆగవని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ స్పష్టం చేశారు. బుధవారం మోరంపూడి జంక్షన్‌లోని గన్నీస్ శుభమస్తు కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్దుల పరీక్షల సమయంలో ఎన్నికలు నిర్వహించకూడదన్న ఉద్దేశ్యంతో పంచాయితీలు, స్థానిక సంస్థల ఎన్నికలను కూటమి ప్రభుత్వం వాయిదా వేస్తున్నదని అన్నారు. పరీక్షలు పూర్తయిన వెంటనే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఎన్నికలను అడ్డుకోవాలని ఎవ్వరూ చూడటంలేదని, ఒక వేళ అడ్డుకోవాలని ఎవరైనా చూసినా ఆగవన్నారు. 2027లో పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో పాలక వర్గం ఏర్పడి ఉంటే వారు కూడా భాధ్యతగా పని చేస్తారని అన్నారు. మేయర్ అభ్యర్థి టిడిపి నుంచే ఉంటారని గన్ని స్పష్టం చేశారు. మేయర్ అభ్యర్థిపై మంత్రి దుర్గేష్, ఎంపి పురంధేశ్వరి మాట్లాడినట్టు తెలిపారు. టిడిపి నుంచే మేయర్ అభ్యర్థి ఉండాలనే అభిప్రాయం వ్యక్తమౌతుందన్నారు. అంతిమంగా కూటమి నిర్ణయించిన అభ్యర్థే ఎన్నికల బరిలో ఉంటారని చెప్పారు. వైసిపి నాయకుల మాటలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయన్నారు.

మూడు మండలాలు జిల్లాలో విలీనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం రెవెన్యూ డివిజన్‌కు చెందిన మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం మండలాలు తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్‌లో విలీనం అయ్యాయని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. సంబంధిత ప్రాంతాల మెరుగైన పరిపాలన, అభివృద్ధి దృష్ట్యా ఈ మార్పులు చేపట్టినట్లు తెలిపారు. ఈ మార్పులు డిసెంబర్ 31వ తేదీ 2025 నుంచి అమలులోకి వచ్చాయన్నారు. ఈ విలీనంతో తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్ పరిధిలో కడియం, రాజమహేంద్రవరం రూరల్, రాజానగరం, సీతానగరం, కోరుకొండ, గోకవరం, అనపర్తి, బిక్కవోలు, రంగంపేటతో పాటు మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం మండలాలు చేరాయన్నారు. ప్రభుత్వం జారీ చేసిన తుది నోటిఫికేషన్ ద్వారా ప్రజలకు మరింత సమర్థవంతమైన పాలన అందుబాటులోకి వస్తుందని ఆమె తెలిపారు.

యర్నగూడెం ఇన్‌ఛార్జ్ సర్పంచ్‌గా రామచంద్రరావు

ప్రజాశక్తి - దేవరపల్లి

మండలంలోని యర్నగూడెం పంచాయతీ ఇన్‌ఛార్జ్ సర్పంచ్‌గా ఉప సర్పంచ్ నరహరిశెట్టి రామచంద్రరావుకు తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించారు. సర్పంచ్ బొంతా భరత్‌బాబు తన వ్యక్తిగత పనుల నిమిత్తం 20రోజులు అందుబాటులో ఉండటం లేదని ఎంపిడిఒ నాగార్జునరావుకు లిఖిత పూర్వకంగా లేఖను అందించారు. ఈ నేపథ్యంలో పాలనా సౌలభ్యం కొరకు ఉపసర్పంచ్‌గా ఉన్న రామచంద్రరావుకు ఇన్‌ఛార్జ్ సర్పంచ్‌గా బాధ్యతలు అప్పగించినట్లు ఎంపిడిఒ తెలిపారు.

జనవరి నుంచి గోధుమ పిండి పంపిణీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రాజమహేంద్రవరం అర్బన్‌లో జనవరి నుంచి ప్రతీ రేషన్ కార్డుకు ఒక కేజీ గోదుమ పిండిని రూ.20కే అందజేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ వై.మేఘాస్వరూప్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలోని అన్ని చౌక ధరల దుకాణాలకు మొత్తం 62.400 మెట్రిక్ టన్నుల గోదుమపిండిని కేటాయించినట్లు తెలిపారు.

పార్కుల సుందరీకరణపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రజలకు అసౌకర్యం కలగకుండా నగరంలో పార్కుల సుందరీకరణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. బుధవారం మోరంపూడి రోడ్డులోని తెలుకుల వారి చెరువు పార్కును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వాకర్లతో మాట్లాడి పార్కులో సదుపాయాలపై ఆరా తీశారు. ఈ పర్యటనలో ఇఇ మాధవి, ఎంహెచ్ఒ వినూత్న, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

నేరాల సంఖ్య తగ్గుముఖం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

గత ఏడాదితో పోలిస్తే 2025 సంవత్సరంలో నేరాల సంఖ్య 15 శాతం తగ్గుముఖం పట్టాయని ఎస్‌పి డి.నరసింహకిషోర్ తెలిపారు. బుధవారం స్థానిక జాంపేట పోలీసు కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025 సంవత్సరాన్ని బట్టి చూస్తే నేరాలు తగ్గుతున్న ధోరణి కనిపిస్తోందన్నారు. దీనికి శాఖా పరంగా తాము తీసుకున్న చర్యలే కారణమన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో పెట్రోలింగ్ పెంచడం జరిగిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ సిసిటివి నెట్ వర్కులు, డ్రోన్లు, ఆటోమేటెడ్ నిఘా పెంచామ న్నారు. అలవాటు పడిన నేరస్తులు, రౌడీ షీటర్లపై క్రమం తప్పకుండా నిఘా పెట్టడం, వారు సంచరిం చే ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నామని అన్నారు. మహిళలపై జరిగిన నేరాలు 7 శాతం తగ్గిందని, అలాగే పిల్లలపై నేరాలు నాలుగు శాతం తగ్గాయ న్నారు. మహిళలు, పిల్లల భద్రతకు రక్షణ చర్యలు చేపట్టామన్నారు. రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలో 6 స్పెషల్ పార్టీలు, 7 శక్తి టీమ్‌లు, రక్షక్ వాహనాలతో గస్తీ నిర్వహించడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాల నివారణకు చర్యలు చేపట్టామన్నారు. పేకాట, కోడిపందాల నివారణకు చర్యలు చేపడుతున్నామని, ఇందుకు డ్రోన్లు ఉపయోగిస్తున్నామన్నారు. అనంతరం శాఖపరంగా ప్రతిభ కనబర్చిన సిబ్బందికి మెమోంటో అందజేశారు. అనంతరం రాజమహేంద్రవరం అడిషనల్ ఎస్‌పిగా (అడ్మిన్)గా పని చేసి, బదిలీపై వేరే జిల్లాకు వెళ్తున్న మురళీకృష్ణను సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎఎస్‌పిలు, డిఎస్‌పిలు, సిఐలు, ఎస్.ఐలు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి నరసింహకిషోర్

ధర్నాలో మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు జువ్వల రాంబాబు

రెవెన్యూ కార్యాలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలి

ప్రజాశక్తి - నిడదవోలు

స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న మండల రెవెన్యూ కార్యాలయ నిర్మాణ పనులను పూర్తి చేయాలని పట్టణ ప్రజల సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. నిర్మాణాన్ని సగంలో వదిలేసిన భవనం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఒబి నిర్మాణ పనులు రీత్యా మండల రెవెన్యూ కార్యాలయాన్ని దూరంగా మార్చటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 2018లో రూ.50 లక్షల వ్యయంతో మున్సిపల్ కార్యాలయం పక్కన రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణం పనులను ప్రారంభించారని తెలిపారు. కొద్ది రోజులకే ఆ పనులు నిలిపివేశారన్నారు. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే అధికారులు స్పందించి నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, నాగేశ్వర రావు, చిరంజీవి, సాయి, రమణ, సుబ్రహ్మణ్యం, నరేంద్ర, నారాయణ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ట్రాక్టర్ తిరగబడి యువకుని దుర్మరణం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట శివారు కోదండరామపురం ప్రాంతానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కాకర రాజు (26) దమ్ము చేస్తుండగా ట్రాక్టర్ తిరగబడి దుర్మరణం చెందాడు. బుధవారం కాపవరం గ్రామం వద్ద దమ్ము చేస్తుండగా రాజుకు ఫిట్స్ రావడంతో ట్రాక్టర్ అదుపు చేయలేక ప్రమాదం సంభవించింది. గమనించిన స్థానికంగా ఉన్న రైతులు రాజును సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే అతడు మృతి చెందాడు.

డీజిల్ స్వాధీనం

ప్రజాశక్తి -తాళ్లరేవు

యానాం నుండి డీజిల్ ఆయిల్‌ను అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి వెయ్యి లీటర్ల డీజిల్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నట్టు కోరంగి ఎస్. ఐ. సత్యనారాయణ తెలిపారు. ఈ దాడుల్లో గొల్లప్రోలు గ్రామానికి చెందిన వెన్న శ్రీను, కర్రి అశోక్‌ను అరెస్టు చేసి టాటా వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా యానాం నుంచి డీజిల్ ఆయిల్ అక్రమంగా తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

కొడవలితో మహిళపై దాడి

ప్రజాశక్తి - సామర్లకోట

సత్యనారాయణపురంలో నివాసముంటున్న ఒక మహిళపై బుధవారం ఒక వ్యక్తి కొడవలితో దాడి చేసి పరారయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం రావు లక్ష్మి రైలులో పువ్వులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తోంది. ఆమె స్థానిక సామర్లకోట సత్యనారాయణ పురంలో ఒంటరిగా నివసిస్తుంది. రైల్వే స్టేషన్లో టీ అమ్ముకునే కాయ రాజా అనే వ్యక్తి లక్ష్మి ఇంటికి వచ్చి కొడవలితో లక్ష్మి కాళ్లు చేతులపై దాడి చేయడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. ఆమెను స్థానికులు సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భారీ చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లాలోని కరప పోలీస్ స్టేషన్లో ఇటీవల చోటు చేసుకున్న భారీ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. 24 గంటల్లోనే నిందితుని అదుపులోకి తీసుకుని, అతడి వద్ద నుంచి రూ.21.05 లక్షల నగదు, 210 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. డిఎస్‌పి మనీష్ దేవరాజ్ పాటిల్ బుధవారం ఆయన కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. కాకినాడ పర్లోపేటకు చెందిన సుంకర తేజ మేస్త్రీగా పని చేస్తూ, వివిధ ఇళ్లలో చోరీలకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. నగర పరిధిలోని కాకినాడ 3 టౌన్, ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన పలు కేసులకు సంబంధించి 13 కేసుల్లో ఇతడే నిందితుడని నిర్ధారించారు. తేజ పర్లోపేటలో ఉన్నాడని రూరల్ సిఐ డిఎస్ చైతన్య కృష్ణకు సమాచారం రావడంతో కరప పోలీసులు అతన్ని పట్టుకున్నట్టు పాటిల్ తెలిపారు. నిందితుడు తేజను కోర్టులో హాజరు పరిచామన్నారు.ఉ అతడు ఇప్పటి వరకూ 13 చోరీలకు పాల్పడినట్టు డిఎస్‌పి గుర్తించారు.

40 కోడి కత్తుల స్వాధీనం

ప్రజాశక్తి - గోపాలపురం

కోడి పందేలా కోసం కోడి కత్తులను తయారు చేస్తున్న కేంద్రంపై పోలీసులు దాడులు చేసి 40 కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. మండలంలోని హుకుంపేటలో కోడి కత్తులను తయారు చేస్తున్నారని పోలీసులు సమాచారం అందింది. ఈ మేరకు ట్రైనీ ఎస్ఐ పి.శివగణేష్ సిబ్బందితో తయారీ కేంద్రంపై దాడి చేశారు. హుకుంపేటకు చెందిన బొల్లం హరికృష్ణను అరెస్టు చేశారు. అతని నుంచి 40 కోడి కత్తులను, తయారీకి ఉపయోగించే సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

తల్లి, కుమార్తెను రక్షించిన శక్తి టీము

ప్రజాశక్తి - కొవ్వూరు

కొవ్వూరులోని రోడ్డు కమ్ రైలు వంతెన పైనుంచి గోదావరిలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన తల్లీకూతుళ్లను శక్తి టీం సిబ్బంది రక్షించారు. 112కి కాల్ రావడంతో శక్తి టీమ్ సభ్యులు అప్ర మత్తమయ్యారు. వెంటనే ఘటనా స్థలానికి చేరు కుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నిస్తున్న మమిళను, ఆమె కుమార్తెను రక్షించారు. కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబంలో ఏర్పడి సమస్య లతో మనస్తాపం చెంది ఆత్మ హత్యకు పాల్పడిందని తెలి పారు. పట్టణ సిఐ విశ్వం ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

3న జాతీయ సదస్సు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో ఈ నెల 3వ తేదీన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె తెలిపారు. బుధవారం కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే 'మహిళా విద్యావేత్తల సాధికారత - ప్రొఫెషనల్ మరియు వ్యక్తిగత సమతుల్యత' అనే అంశంపై ఒక రోజు జాతీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో మహిళా కమిషన్ రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ రాయపాటి శైలజ, సిసిఇ అకాడమి గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్.తులసి, నన్నయ యూనివర్శిటీ ప్రొఫెసర్ విజయనిర్మల, వ్యాపారవేత్త డాక్టర్ రాధిక, శాస్త్రవేత్త ఉషా పూజాల పాల్గొంటారని తెలిపారు. వివిధ కళాశాలల నుంచి వచ్చే అధ్యాప కులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, పాల్గొన్న ప్రతినిధులకు సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు.

పింఛన్ల పంపిణీ పర్యవేక్షణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

నూతన సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకుని ఒకరోజు ముందుగానే ప్రభుత్వం అందజేసిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నగర కమిషనర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. బుధవారం ఉదయం విఎల్.పురం పరిసర ప్రాంతాల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ వినూత్న, ఇఇ మాధవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థుల అవగాహనా ర్యాలీ

డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యం

ప్రజాశక్తి - మామిడికుదురు

డ్రగ్స్ లక్ష్యముగా నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదాం అంటూ జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి సూరి మేను శ్రీనివాసరావు సూచించారు. పాశర్లపూడి బాడవ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆర్‌విఎస్.రమాదేవి అధ్యక్షతన మండల జెజెవి ఆధ్వర్యంలో మాదకదవ్యాల నిర్మూలనపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ప్ల కార్డులు ప్రదర్శించి, కరపత్రాల పంపిణీ చేసి, నినాదాలతో, వక్తల ప్రసంగాలతో 216వ జాతీయ రహదారిలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజోలు ప్రొహిబిషన్ ఎస్ఐ కెవివి.సుధాకర్, సిబ్బంది, జెజెవి అధ్యక్షులు జివిఎన్.ప్రసాద్, సిహెచ్.శ్రీధర్. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వెదురుమూడిలో గర్భిణులకు సీమంతాలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

వెదురుమూడి లో బుధవారం గర్భిణులకు సీమంతాలు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని భగవాన్ సత్య సాయి బాబా సమితి భజన మండలి కన్వీనర్ పి.ధనలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 10 మంది గర్భిణులకు సీమంతాలు జరిపి వారికి పసుపు, కుంకుమ, గాజులు, చీరలు, స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమితి కన్వీనర్ డివి. సిద్ధాంతి, యరమాటి వెంకటరమణ, చింతలూరు లక్ష్మి, చామర్తి అంజనీ దేవి, కాకి కమల అంగన్‌వాడీ కార్యకర్త జానకి దేవి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

యోధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి - అమలాపురం

దేశాభివృద్ధిలో అహోరాత్రులు శ్రమిస్తున్న యోధులకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసి దుర్గారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన బుధవారం మాట్లాడుతూ సరిహద్దుల్లో కాపలా కాసే జవాన్లు, దేశానికి అన్నం పెట్టే రైతులు, రాజ్యాంగ విలువలను కాపాడే న్యాయమూర్తులు, శాంతిభద్రతల రక్షకులైన పోలీసులు, సమాజ నిర్మాణంలో భాగస్వాములైన ఉపాధ్యాయులు, వైద్యులు, శాస్త్రవేత్తలు, పారిశుధ్య కార్మికులు, పారిశ్రామిక శ్రామికుల సేవలను. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల. సేవలను కొనియాడారు. వీరి కృషి వల్లే దేశం పురోగతి బాటలో పయనిస్తోందని పేర్కొన్నారు. కుల వివక్ష లేని సమానత్వ సమాజం కోసం పోరాడుతూనే, దేశాభివృద్ధికి తోడ్పడే ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ 2026 నూతన సంవత్సరం అందరి జీవితాల్లో సుఖశాంతులు నింపాలని ముఖ్యంగా యువతరం వివిధ రంగాల్లో రాణించి దేశ ఖ్యాతినిచాటాలని ఆయన ఆకాంక్షించారు.

రౌడీ షీట్ వెనక్కి తీసుకోవాలి : ఎఐఎస్ఎఫ్

ప్రజాశక్తి - ఆలమూరు

విద్యార్థి నాయకులపై పెట్టిన రౌడీషీట్‌ను వెనక్కి తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి రవికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సమత కార్యాలయం నందు విలేకరులతో ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై అఖిల భారత విద్యార్థి సమాఖ్య నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. అరెస్టులు, కేసులు ఉద్యమాలను ఆపలేవన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయిం దన్నారు ఫీజురీయింబర్స్మెంట్‌లు విడుదల చేయాలని, మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ఆపాలి, యూనివర్సిటీలకు నిధులు ఇవ్వాలి, సంక్షేమ హాస్టల్‌లో మౌలిక వసతులు పెంచాలని, మెస్ చార్జీలు పెంచాలని, పేదల విద్యార్థుల కోసం పోరాటం చేస్తున్న ఎఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు పెట్టడం మాత్రం చేస్తున్నారని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. అక్రమంగా పెట్టిన కేసులు వెనక్కి తీసుకోకపోతే అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కుమార్, నూకన్న ప్రసాద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిపై గ్రామసభ

ప్రజాశకి - కపిలేశ్వరపురం

నేలటూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ఉపాధి హామీ పనుల నిర్వహణ పై సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో 2024- 25 సంవత్సరంలో గ్రామంలో చేపట్టిన ఉపాధి పనులలో గుర్తించిన పలు అంశాలపై చర్చించారు. డిఆర్‌పి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ సాధారణంగా ప్రతీ పనికి 14 రకాల డాక్యుమెంట్లు నిర్వహించాల్సి ఉండగా కేవలం 10 మాత్రమే జతపరిచారన్నారు. మస్తర్లలో కొట్టివేతలు, దిద్దివేతలు, ఎస్టిమేషన్ కంటే ఎంబుక్ లో ఎక్కువగా చేసి పేమెంట్ చేసినట్లు, కొలతల్లో వ్యత్యాసాలు, తదితర అంశాలను గుర్తించినట్లు తెలిపారు. సామాజిక తనిఖీల్లో గుర్తించిన అంశాలను సోషల్ ఆడిట్ ప్రజావేదికలో చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభలో ఉప సర్పంచ్ శనక్కాయల దొరబాబు, ఎంపిటిసి సభ్యురాలు రుద్రాక్షల వీర గౌరీ కుమారి, గ్రామ కార్యదర్శి పి.మోహన్, ఎపిఒ రంజిత్ సింగ్, సీనియర్ మేట్ జి.రాజేష్, విఎస్ఎ.రాజు, ఉపాధి హామీ కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీల్లో విద్యార్థినికి ప్రథమ స్థానం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఇటీవల శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఎపి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాస రచన పోటీలలో అమలా పురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థిని ఇంద్రాణి ప్రథమ స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కరాటం మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ ట్రాన్స్‌ఫర్ యువర్ సెల్ఫ్, ట్రాన్స్‌ఫర్ ది వరల్డ్ అనే అంశంపై నిర్వహించి వ్యాసర చన పోటీలలో విద్యార్థిని ఇంద్రాణి ప్రథమ స్థానం సాధించిందన్నారు. శ్రీ సత్యసాయి సేవా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు చేతుల మీదుగా విద్యార్థిని బహుమతి అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇంద్రాణిని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో కరస్పాండెంట్ కెవిఆర్.నరసింహారావు, ఛైర్మన్ ఎం.విజయలక్ష్మి, వైస్ ఛైర్మన్ కరాటం ప్రవీణ్, వైస్ ప్రిన్సిపల్ వై.వరప్రసాద్, అధ్యాపకులు ఆమెను అభినందించారు.

సులోచన సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - గోకవరం

డివిపిఆర్ పాఠశాల ఉపాధ్యాయిని ఎంఎస్.సులోచన విద్యార్థులకు చేసిన సేవలు మరువలేనివని పలువురు ప్రముఖులు అన్నారు. మండలంలో మల్లవరం డివిపిఆర్ ఎయు పి హైస్కూల్ పాఠశాలలో కరస్పాండెంట్ వైడివిపిజె.ప్రభాకర్‌రావు అధ్యక్షతన ఎంఎస్.సులోచన ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ నాయకులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. సులోచన 39 ఏళ్లుగా విద్యారంగంలో సేవలు అందించారన్నారు. విద్యార్థులకు బంగారుబాటలు వేశారనానరు. అనంతరం సులోచనకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కడియంకు బెస్ట్ పోలీస్‌స్టేషన్ అవార్డు

ప్రజాశక్తి - కడియం

కడియం పోలీస్ స్టేషన్‌కు 'బెస్ట్ పోలీస్ స్టేషన్' అవార్డు లభించింది. ఈ అవార్డును కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు ఎస్‌పి నరసింహకిషోర్ చేతుల మీదుగా బుధవారం అందుకున్నారు. చట్టం పరిరక్షణ, నేరాల నియంత్రణ, సత్వర కేసుల పరిష్కారం, ప్రజలకు సకాలంలో సేవలు అందించడం, పోలీస్ స్టేషన్ పనితీరులో మెరుగుదల వంటి అంశాల్లో కడియం పోలీస్ స్టేషన్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ అవార్డుకు ఎంపికైందని సిఐ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో సేవలు అందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఎస్‌పి సూచించారని సిఐ తెలిపారు.

'యాత్రికుల పేరిట వైసిపి బురద రాజకీయం'

ప్రజాశక్తి - కొత్తపేట

యాత్రికుల పేరిట వైసిపి బురద రాజకీయం చేస్తోందని టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి ఆరోపించారు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ద్రాక్షారామం ఆలయం దగ్గర శివలింగం ధ్వంసం జరిగిన ఘటనపై పోలీసు యంత్రాంగం అప్రమత్తమై గంటల వ్యవధిలోనే నిందితుడను పట్టుకోవడమే కాకుండా విగ్రహ ధ్వంసానికి కారణాలు కూడా ప్రజల ముందు ఉంచిందన్నారు. రాష్ట్రంలో ఆలయాలు, మసీదులు, చర్చిలు పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

దాతకు స్వామి వారి చిత్రపటం అందజేసిన సహాయ కమిషనర్

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - మామిడికుదురు

రాజమండ్రికి చెందిన బొండపల్లి వరలక్ష్మి, వారి కుటుంబ సభ్యులు అప్పనపల్లి శ్రీబాలబాలాజీ స్వామిని దర్శించుకుని స్వామివారి అన్న ప్రసాద ట్రస్ట్‌కు బుధవారం రూ.50,111 విరాళంగా సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు. వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రాలతో సత్కరించారు. వీరి ఆలయ ఇంఒ శ్రీస్వామి వారి చిత్రపటం అందజేశారు.

పురపాలక సంఘ కార్యాలయం, పెద్దాపురం

ఆర్.ఒ.సి.నెం.606/2025-ఇ1 తేదీ.30-12-2025

షార్టు టెండర్ నోటీసు

పెద్దాపురం పురపాలక సంఘమునకు సంబంధించి శతాబ్ది పార్కును తాత్కాలికముగా ది.01-01-2026 నుండి ది.31-12-2027 వరకు రెండు సంవత్సరముల కాల పరిమితికి కౌన్సిల్ వారి తీర్మానం నెం.419, తేదీ.30-10-2025 మరియు 456, ది. 27-11-2025 ననుసరించి షరతులకు లోబడి లీజు పద్ధతిపై అప్పగించుటకు గాను సీల్డు టెండర్లు ది. 09-01-2026న సాయంత్రం 4-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం గం॥ 4-30లకు అప్పటికి హాజరు అయిన టెండరు దారుల సమక్షంలో కమిషనర్ వారు గాని, వారి అనుమతి పొందిన వేరొక అధికారి వారిచే గాని టెండర్లు తెరువబడును. టెండర్ సమయము మార్చుటకు లేక టెండర్ రద్దు చేయుటకు కమిషనర్ వారికి పూర్తి అధికారం కలదు. టెండర్ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో కానీ, ఈ కార్యాలయం ట్రెజరీ నందు గాని నిర్ణీత సమయములో కమిషనర్, పెద్దాపురం పురపాలక సంఘం వారి పేరు మీద తీసి, షెడ్యూల్‌నకు జత చేసి టెండర్ దాఖలు పర్చవలెను. సక్రమముగ లేని టెండర్ షెడ్యూల్ పరిగణ లోనికి తీసుకొనబడవు.

ఇతర వివరములకు ఆఫీసు పని వేళల యందు డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారిని గాని లేక ఇంజనీరింగ్ విభాగం నందు గాని సంప్రదించవలెను.

1. టెండర్ షెడ్యూల్ ఖరీదు రూ. 1000/-
2. టెండర్ ధరావతు రూ. 2,00,000/-

టెండర్ షెడ్యూల్‌నకు రుసుము చెల్లించుటకు ఆఖరు తేదీ	: 08-01-2026
టెండర్ ధరావతు చెల్లించుటకు ఆఖరు తేదీ	: 08-01-2026
టెండర్ షెడ్యూల్ జారీ చేయు మరియు టెండర్ దాఖలు చేయు తేదీ	: 09-01-2026

సం/- **కమిషనర్,** పెద్దాపురం పురపాలక సంఘం

41 గ్రామాలలో నాలుగో దశ రీ సర్వే

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో నాలుగో దశ రీ సర్వే ప్రక్రియ 41 గ్రామాలలో నిర్వహించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్తపేట డివిజన్లో 13 గ్రామాలు అమలాపురం డివిజన్లో 28 గ్రామాలలో ఈ ప్రక్రియను నిర్దేశిత మార్గద ర్శకాల గడువుల ప్రకారం ప్రక్రియను ప్రారంభించి పూర్తి చేస్తూ లక్ష్యాలను చేరుకోవాల న్నారు.

రైతన్న సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - దేవరపల్లి

రైతన్న సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని యర్నగూడెం పిఎసిఎస్ అధ్యక్షులు పెన్మెత్స సుబ్బరాజు అన్నారు. బుధవారం యర్నగూడెం సొసైటీలో ఆధునికీకరించిన బ్యాంకు లాకర్ల భవనాన్ని ప్రారంభించారు. అనంతరం సొసైటీ వద్ద నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, పలు సొసైటీలో ఛైర్మన్లు, రైతులు పాల్గొన్నారు.

కొవ్వూరు మున్సిపాలిటీకి గ్రేడ్-1 హోదా

ప్రజాశక్తి - కొవ్వూరు

కొవ్వూరు పురపాలక సంఘానికి గ్రేడ్ -1 హోదా దక్కింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని చైర్ పర్సన్ భావనరత్నకుమారి తెలిపారు. ఇటీవల స్థానిక ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు పురపాలక శాఖ మంత్రి నారాయణకు కొవ్వూరు మున్సిపాలిటీ అప్‌గ్రేడ్ కోసం విన్నవించారు. మున్సిపాలిటీ ఆదాయం రూ.6 కోట్లకు పైబడినందున గ్రేడ్ 1కు మార్చాలని కోరారు. దీనిలో బాగంగం పురపాలక శాఖ నుంచి బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయని చైర్‌పర్సన్ తెలిపారు. కూటమి ప్రభుత్వానికి, మంత్రికి, స్థానిక ఎంఎల్ఎ వెంకటేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు.

యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపిపి

ప్రజాశక్తి - కడియం

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిపి

యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఎంపిపి వెలుగు బంటి ప్రసాద్ బుధవారం ఆవిష్కరించారు. ఎంపిపి స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్, సిఎల్ పుస్తకాలను ఆయన యుటి ఎఫ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, రాష్ట్ర కౌన్సిలర్ అనిత, ప్రధాన కార్యదర్శి అబ్బాయి, మండల అధ్యక్షుడు శాస్త్రి, సహాధ్యక్షురాలు ఎం.బ్యూలారత్నం, గౌరవ అధ్యక్షులు రవిశంకర్, కుటుంబ సంక్షేమ కార్యదర్శి బి. నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

మానవత కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి - దేవరపల్లి

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ దేవరపల్లి మండల శాఖ నెలవారీ సమీక్షా సమావేశం బండి సూర్యప్రకాశరావు అధ్యక్షతన బుధవారం జరిగింది. గత నెలలో నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించారు. 2026 జనవరి నెలలో మెడికల్ క్యాంపు నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే శాంతి రథం కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష జరిపి, మానవత భవనానికి కరెంటు సౌకర్యం ఏర్పాటు చేయాలనే తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా మానవత శాఖ ఛైర్మన్ బల్ల సూర్యచక్రాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో కేసిరాజు సీతారామయ్య, కేసిరాజు రాజకుమార్, పప్పు వెంకటరామారావు, తీగల లక్ష్మీనారాయణ, నున్న శివరామకృష్ణ, ఆకుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తా : గోరంట్ల

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన హామీలు, ఇవ్వని హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వైసిపి పాలనలో రూ.8 లక్షల కోట్లను అప్పు తెచ్చి కూడా అభివృద్ధిని గాలికొదిలేశారని విమర్శించారు. ప్రధాని మోడీ సహకారంతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తున్నదని అన్నారు. మళ్లీ వచ్చేస్తాం అని జగన్ చెప్పుకోవడం వింతగా ఉందని, జగన్ మళ్లీ రానేరాడని, కూటమి కలిసికట్టుగా జగన్‌ను అధికారంలోకి రాకుండా అడ్డుకుంటుందని అన్నారు.

వివరాలు తెలుపుతున్న ఎస్‌పి రాహుల్ మీనా

శివలింగం ధ్వంసం చేసిన నిందితుని అరెస్ట్

ప్రజాశక్తి - అమలాపురం

ద్రాక్షారామం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ ఆవరణలోని కోనేరులో శివలింగాన్ని ధ్వంసం చేసిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం ఎస్‌పి రాహుల్ మీనా తెల్పిన వివరాల ప్రకారం.. ద్రాక్షారామం పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో దర్యాప్తు చేపట్టి రామచంద్రపురం మండలం తోటపేట గ్రామానికి చెందిన శీలం శ్రీనివాస్‌ను బుధవారం అతని నివాసం వద్ద పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. నిందితుడు నేరానికి ఉపయోగించిన ద్విచక్రవాహనం, సుత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వ్యక్తిగత విభేదాల నేపథ్యంలో నిందితుడు గత నెల 30న అర్ధరాత్రి అనంతరం ఆలయానికి వెళ్లి కోనేరు మెట్ల వద్ద ఉన్న శివలింగాన్ని సుత్తితో కొట్టి ధ్వంసం చేశాడన్నారు. అనంతరం అతను పరారైనట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, 50కు పైగా సిసి కెమెరాల పుటేజ్‌ను పరిశీలించి నిందితుడిని గుర్తించామన్నారు. కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన రామచంద్రపురం సిఐ ఎమ్.వెంకట నారాయణ, ద్రాక్షారామ ఎస్ఐ ఎమ్.లక్ష్మణ్, రామచంద్రపురం ఎస్ఐ ఎస్.నాగేశ్వరరావు, పామర్రు ఎస్ఐ జి.సోమేంద్రతో పాటు సిబ్బందిని ఎస్‌పి అభినందించారు.

శ్రీ సత్యదేవా నర్సరీలో మొక్కల కూర్పు

న్యూ ఇయర్‌కు శ్రీ సత్యదేవా నర్సరీ ముస్తాబు

ప్రజాశక్తి - కడియం

మండలంలోని కడియపులంక శ్రీ సత్యదేవా(అబ్బులు) నర్సరీ నూతన సంవత్సర వేడుకలకు ముస్తాబైంది. న్యూ ఇయర్‌కు స్వాగతం పలుకుతూ సుమారు 45 వేలు మొక్కలతో అందమైన కూర్పును ఏర్పాటు చేశారు. అల్ట్రానేంట్రా (వైట్, రెడ్, గ్రీన్, ఎల్లో) ఆర్బిఫోలియా (బ్లాక్) మనోడాక్రస్, డ్రెస్సినా (మిల్క్, గోల్డ్), ఫైకస్, సాల్రియా, చామంతి తదితర రకాల మొక్కలతో ఈ అలంకరణ చేశారు. శ్రీ సత్య దేవా నర్సరీ అధినేత పుల్లా ఆంజనేయులు, కుమారులు వీరబాబు, రాజశేఖర్ ఆధ్వర్యంలో దీన్ని తీర్చి దిద్దారు.

బాధితులకు భరోసాగా బాధ్యత సేవా సంస్థ

ప్రజాశక్తి - కడియం

మండలంలోని కడియపులంక గ్రామపంచాయతీ పరిధిలోని దోసాలమ్మ కాలనీలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన యల్లంశెట్టి సముద్రుడు, లక్ష్మీల కుటుంబాలకు బాధ్యత సేవా సంస్థ బియ్యం, వంట సామాగ్రి, దుస్తులు, నగదు, అందజేసింది. అలాగే వైసిపి నాయకులు ఈలీ గోపాలం 25 కేజీల బియ్యం, దుస్తులు, ఆరేటి వెంకట్రావు రూ.రెండు వేలు అందజేశారు. ఈ సందర్భంగా బాధ్యతా సేవా సంస్థ అధ్యక్షులు గిరజాల బాబు మాట్లాడుతూ బాధితులు తమ జీవితకాలం కష్టపడి సంపాదించి, ఇల్లు నిర్మించుకుందామని ఉంచుకున్న రూ.4.50 లక్షల అగ్ని ప్రమాదంలో కాలి బూడిదవటం దురదృష్టకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టి శ్రీను, మార్గాని బలరామ్, గట్టి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని తిరుగుడు మెట్ట గ్రామంలో రూ.30 లక్షల విలువ చేసే ఉపాధి చట్టం నిధులతో చేపట్టే సిసి రోడ్డు నిర్మాణానికి ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుగుడు మెట్ట గ్రామాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పింఛన్‌దారులకు ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. గ్రామంలోని జడ్‌పి ఉన్నత పాఠశాల ప్రహారికి గ్రామానికి చెందిన దాత అన్నమరెడ్డి సత్తిబాబు ఆర్థిక సహాయంతో అమర్చిన మెయిన్ గేటును ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎఎంసి ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, కూటమి నాయకులు, ఎపిఒ రమాదేవి, కార్యదర్శి సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

సిఐ విశ్వంకు ఉత్తమ పురస్కారం

ప్రజాశక్తి - కొవ్వూరు

పట్టణ సిఐ పి.విశ్వంకు 2025లో ఉత్తమ సేవలందించినందుకు ఉత్తమ ప్రతిభా పురస్కారం దక్కింది. రాజమహేంద్రవరం జాంపేటలోని పోలీస్ కన్వెన్షన్ హాల్లో బుధవారం నిర్వహించిన వార్షిక సదస్సులో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఎస్‌పి డి.నరసింహకిశోర్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారం అందుకున్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా రెండో క్వార్టర్‌లో నేర పరిశోధన, నిందితులను అరెస్టు చేయడంలో రాష్ట్రంలో మొదటి స్థానాన్ని ఆయన సాధించారు. ఈ మేరకు అప్పట్లో ఎబిసిడి అవార్డును ఆయన అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి జి.దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

PUBLICATION
IN THE COURT OF THE HON"BLE CIVIL JUDGE SENIOR DIVISION AMALAPURAM
IA.No.62/2023 in O.S.No.49/2023

Between:-

Thota Pundarikashulu, S/o.Satyanarayana, Hindu,Business, age51years, Resident of Muslim Street, Amalapuram, Dr.BRA Konaseema Distric. **...Petitioners/Plaintiffs**

Vs

Kakarlapalli Varalakshmi, W/o. Annavaram Satyanarayana, D.No.1-196, Mallepalli Village, Gandepalli Mandal,Kakinada District. **...3rd respondent.D3**

The above named plaintiff has instituted the above suit as well as I A. The matter stands posted to **02-01-2026** at **10.30 A M** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at **10.30 AM** and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

(By the Orders of the Hon'ble Court)
M.Adinarayana Rao
Advocate, Amalapuram, Dt.29-12-2025

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.92/2013 in O.S.No.27/2005

Between:-

సంకు ఏడుకొండలు **... DHR**

And

పేరాబత్తుల చంద్రావతి And Others **...JDRs**

1. పేరాబత్తుల చంద్రావతి W/o.(late)కృష్ణమూర్తి, డోర్‌నెం. 2-42,తొండవరం,అంబాజీపేట మండలం.
2. నందెపు లక్ష్మి సత్యవతి, W/o.(late)రామకృష్ణ, డోర్‌నెం. 1-4-28/2, దుడ్డువారి అగ్రహారం, అమలాపురం.
3. యర్రంశెట్టి సోమమ్మ , W/o.రమణయ్య, డోర్‌నెం. 2-85, ఈతకోట,రావులపాలెం.
4. సంకు మణి, W/o.ఏడుకొండలు, డోర్‌నెం. 2-85, భువనపల్లి, తాడేపల్లిగూడెం.
5. తోట లక్ష్మి శకుంతల,W/o.రామస్వామి నాయుడు, డోర్‌నెం. 8-1-2/1, తొండవరం, అంబాజిపేట మండలం.
7. పేరాబత్తుల ఏసుబాబు S/o.(late) కృష్ణమూర్తి, డోర్‌నెం. 2-42,తొండవరం,అంబాజీపేట మండలం.
8. దున్న విజయలక్ష్మి, W/o.వరప్రసాదు, డోర్‌నెం. 11-88, నల్లావారి వీధి, అమలాపురం.

...JDR'S 1 to 5 మరియు 7and 8

పై నెంబరు పిటిషనను డిక్రిబాకీ వసూలు నిమిత్తం DHR దాఖలు చేసినారు. ఇందుకోర్టు వారు JDR కు నోటీసు ఆర్డరు చేయగా **JDR'S 1 to 5 మరియు 7and 8.** లు ఉద్వేశ్యపూర్వకంగా నోటీసులు తీసుకొనక పోవుటచే శ్రీ కోర్టువారు ఈ పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు. కావున **ది.08-01-2026** సం॥తేదిన ఉదయం **10.30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కానీ హాజరు కావలెను. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)
N.V.సూర్యనారాయణ
N.V.కృష్ణమూర్తి
అమలాపురం అడ్వకేట్స్,అమలాపురం
ది.30-12-2025 సెల్.9440842076

CHANGE OF NAME

My Old name is **NAGAMANI BADAM** W/o. **BADAM KRISHNAPRASAD**, My Changed Name is **NAGADEVI BADAM** W/o. **BADAM KRISHNAPRASAD**. Since today onwards I am being Called as **NAGADEVI BADAM** W/o.**BADAM KRISHNAPRASAD**

NAGADEVI BADAM
D.No.35-1-74/4,
Kanchumarthy Vari Street,
Mangalavarapupeta,
Rajahmundry Urban-533101
Cell.8978917107

ఒరిజినల్ డాక్యుమెంట్లు పడిపోయినవి

నా పేరు పసల ధర్మరాజు తండ్రి పసల పెద్దిరాజు, డోర్ నెం:1-69/1, తిరుమాలి గ్రామం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా. నేను ది.10-12-2025 వ తేదీన నా ఒరిజినల్ దస్తావేజులు జిరాక్స్ నిమిత్తం తిరుమాలి గ్రామం నుండి ఏలేశ్వరం బాలాజీ సెంటర్ కు ఆటోలో వెళుతుండగా పడిపోయినవి. నా ఒరిజినల్ దస్తావేజు **నెంబర్:2247/2012** గా రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు పడిపోయినవి. ఎంత ప్రయత్నించినా అవి దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు గాని, ఫోన్ నెంబర్ కు గాని తెలియజేయ వలసినదిగా కోరుతున్నాను.

పసల ధర్మరాజు
తండ్రి పసల పెద్దిరాజు, డో.నెం:1-69/1,
తిరుమాలి గ్రామం, ఏలేశ్వరం మండలం,
కాకినాడ జిల్లా, 533429,
సెల్:9848647925.

ప్రకటన

కాకినాడ జిల్లా పెద్దాపురం వాస్తవ్యులు బీరక సుబ్బారావు గారి కుమారుడు బీరక బసవలింగం గారు మాకు ఇచ్చిన సంజాయిషీ పై ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయునది ఏమనగా మా క్లైంటు బీరక బసవలింగం గారి తండ్రి సుబ్బారావు గారు తల్లి గృహలక్ష్మి గారు కలసి దిగువ షెడ్యూలు ఆస్తి ది.18-01-1977 DocNo.43/1977 గా మాడా మల్లికార్జున రావు గారి వద్ద కొనుగోలు చేసి ఉన్నారు. దరిమిలా బీరక సుబ్బారావు గారు తన సగభాగం తన అనంతరం తన భార్య గృహలక్ష్మి కు చెందేలాగా ది.09-01-1979 DocNo.1/1979 గా ఆఖరి వీలునామా వ్రాసి ది.25-01-2022 తేదీన కాలం చేసినారు. దరిమిలా బీరక గృహలక్ష్మి గారు తన కుమారుడు బసవలింగం గారి పేరున ది.06-02-2023 DocNo.704/2023 సెటిల్మెంట్ దస్తావేజు రీత్యా మరియు ది.15-03-2024 DocNo.8513/2024 సవరణ దస్తావేజు రీత్యా తన భాగము తన భర్త గారి వీలునామా ద్వారా దాఖలుబడిన భాగము కలిపి వ్రాయించి ఇచ్చి ఉన్నారు. మా క్లైంట్ సదరు ఆస్తిపై బ్యాంకు రుణము పొందుచున్నారు. కావున సదరు వీలునామాపై మరియు ఆస్తిపై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నట్లు అయితే వారం రోజుల్లోగా ఆధారాలతో మా క్లైంటుకు తెలియపరచవలెను.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం పెద్దాపురం సబుడి పెద్దాపురం మున్సిపాలిటికి చెందిన పాత వార్డు 10 క్రొత్త 9 నాగం పేటలో TS No.3-8-444 D.No.11-2-4 పాత అసెస్మెంట్ 3320 క్రొత్త 1062003505 గ్రౌండ్ ఫ్లోర్ ఫస్ట్ ఫ్లోర్ సెకండ్ ఫ్లోర్ మేడ స్థలం కు హద్దులు

తూరు :- 18-9 రాజవీధి, ధక్షిణం:- 54 రూత్తల సింహాచలం గారి ఇల్లు స్థలం, పడమర:- 18-9 గేదెల శ్రీనివాస్ గారి ఇల్లు స్థలం, ఉత్తరం :- 54 పడాల గాంధీ గారి ఇల్లు స్థలం సదరు హద్దుల మధ్య 112-5 చ.గ.లేక 94.06చ మీ గ్రౌండ్ ఫస్ట్ ఫ్లోర్ డాబా ఇల్లు స్థలం కరెంటు ఈజ్మెంట్లు హక్కులతో సహా

పి.మృత్యుంజయరావు
అడ్వకేట్, డోర్‌నెం. 11-6-7
నాగమ్మపేట, పెద్దాపురం
సెల్.9848113611